# గీతమాల

కావ్యకంఠ **శ్రీ వాసిష్ఠ గణపతిముని** విరచితము.

తెలుగు తాత్పర్యములు :

## గుంటూరు లక్ష్మీకాంతముచే

సమకూర్చబడెను.

వికారి

**1959**

వెల : రు. **1-50** న. పై.

## 2. గణపతి గీతమ్

శ్లో. భద్రతరమూర్తిం భద్రతమకీర్తిమ్ ।
రుద్రతనయం తం గాయత మహాన్తమ్ ॥ 1

శ్లో. జ్యోతిరిహ సూక్ష్మ జ్వాల మతి దీప్తమ్ ।
భాతి కులకుండే యోగి మనుజాప్తమ్ ॥ 2

శ్లో. తన్నమత వాచో దైవత ముదారమ్ ।
సంకట శతానాం యాతు మిహ పారమ్ ॥ 3

శ్లో. తం గణపతిం యో విస్మరతి లోకే ।
సంతత మభాగ్యో మజ్జతి స శోకే ॥ 4

శ్లో. దంపతి విహారః శీత శశిఖండే ।
నందన నివాసో దీప్త కులకుండే ॥ 5

శ్లో. మిత్ర కురు భక్తిం విశ్వ యువరాజే ।
దేహి హృదముష్మై యోగి నుతి భాజే ॥ 6

## 2. గణపతి గీతము

1. ఓ జనులారా ! భద్రతరమూర్తియు, భద్రతమకీర్తియు గల మహానుభావుడైన ఆ గణపతిని (రుద్రతనయుని)మీరు స్తుతింపుడు.

2, ఇచ్చట సూక్ష్మజ్వాలలు గలిగి యత్యంత ప్రకాశమానమై యోగులచే పొందబడు జ్యోతి కులకుండమందు (అనగా మూలాధార చక్రమందు) భాసించుచున్నది.

3, ఓ జనులారా ! ఇహలోకసంకట శతములను దాటుటకును మీరుదారమైన ఆ వాగ్దైవమునకే నమస్కరింపుడు.

(మొదటి గీతములోని అగ్నియొక్క దేవతాతత్త్వమును బోలి గణపతి తత్త్వముగోచరించుచున్నది. అట్లైనను, అగ్నియను తత్త్వము యొక్క వ్యవహారరూపము గణపతియని గ్రహించవలెను)

4. ఎవడీలోకమందా గణపతిని స్మరింపక మరచుచున్నాడో, నిర్భాగ్యుడైన ఆ జనుడు శోకమందెల్లప్పుడు మునిగియుండును.

5, శీతలమైన చంద్రుని యందు (అధ్యాత్మపరముగా సహస్రార చంద్రకళయని గ్రహించవలెను.) దంపతి - అనగా శివదంపతుల యొక్క - విహారము, దీప్తమైన కులకుండమందు నందన - అనగా గణపతియొక్క - నివాసము చెప్పబడును.

6. ఓ మిత్రుడా ! విశ్వమునకు యువరాజైన ఆ గణపతి యందు భక్తినుంచుము. యోగీశ్వరులకు నుతిపాత్రుడగు నీ గణపతి దైవము కొఱకు నీ హృదయము నిమ్ము.

శ్లో. అత్ర సశరీరే మూలశిఖిరూపీ ।
యోగవిముఖో నా విందతి న పాపీ ॥ 7

శ్లో. ధ్యాయతి సదాంత ర్యోఽగ్ర భుజమేతమ్ ।
తం భజతి దేవీ సిద్ధిరతి పూతమ్ ॥ 8

శ్లో. తస్య వరభాసా సంద్రవతి శీర్షమ్ ।
యస్య పరితప్తం విందతి సహర్షమ్ ॥ 9

శ్లో. యోగవిద ఆహుః శీర్షరసధారామ్ ।
సిద్ధి శత హేతుం తా మమృత సారామ్ ॥ 10

శ్లో. పీఠ మధి రూఢం మూలసరసీజమ్ ।
సర్వ భువనానాం నౌమి యువరాజమ్ ॥ 11

శ్లో. కాచన రుచిస్తే భర్గసుత పూతా ।
మంగళ సుషుమ్నా మార్గచర మాతా ॥ 12



7. ఇక్కడ శరీరమందు మూలాధారాగ్ని శిఖరూపుడై యున్న అతనిని యోగమభ్యసించని పాపాత్ము డెఱుగ జాలడు.

8. ఎవడతని నగ్రభుక్కుగా నిత్యము తన యాంతర్యమందు ధ్యానించునో, మిగుల పవిత్రమైన ఆమనుజునాశ్రయించి సిద్ధియను దేవి యుండును.

9. శ్రేష్ఠమైన కాంతులచే పరితప్తమగు గణపతి శిరస్సు నెవడు తెలిసికొనుటకు సంతోషపడునో, వాని శిరస్సు ద్రవించును. (అనగా వాని సహస్రారకమలము వికసించి,యందుండి సుధద్రవించునని భావము. ఇది గణపతికి గల గజశిరస్సు యొక్క యనుగ్రహతత్త్వము)

10. యోగవిదులా శీర్షరసధారనే నూఱ్ఱికొలది సిద్ధులనిచ్చు నమృతసారమని చెప్పుచున్నారు.

11. మూలాధారకమలమనెడి పీఠము నధిష్ఠించి(మాయందాధిపత్యము వహించి) యున్నట్టి, సర్వభువనములకు యువరాజై యున్నట్టి యీ గణపతి దైవమునకు నేను నమస్కరింతును.

(ఇతని యువరాజ పీఠము పిండ శరీరములందున్నందున నితడే నరశరీరములను శాసించు ప్రథమ నరపాలకుడని భావము)

12. ఓభర్గసుతుడా ! పవిత్రమైన నీయొక్క ఒకానొక రశ్మి మంగళకరమగు సుషుమ్నామార్గమున చరియించువారికి తల్లి యగుచున్నది. (అనగా సుషుమ్నానాడి యందతని యొక్క రశ్మియే జీవులకు ప్రాణదాయినియై, జననివలె ననుగ్రహించు చున్నదని భావము. సుషుమ్నయను నాడి యీరశ్మికి నరశరీరములందేగాక సూర్యునినుండి యితర శరీరములను బొందుటకును మార్గమగుచున్నది.)

శ్లో. భాగ్య మఖిలానాం దేవ తవ హస్తే ।
భూరి మహిమానం వర్ణయతు కస్తే ॥ 13

శ్లో. హస్తి వదనో నా సత్వ మధిదైవమ్ ।
సంకట హరార్యైః సంగదిత మేవమ్ ॥ 14

శ్లో. త్వత్పదసరోజే యస్యహృదిభక్తిః ।
కాపి శివసూనో తద్వచసి శక్తిః । 15

శ్లో. త్వం ఖలు మఘోనో ధూత సుజనార్తిః ।
అత్ర భువి కాచి త్కార్యకర మూర్తిః ॥ 16

శ్లో. త్వాం భజతిగాఢ ప్రీతి రతిశస్తా ।
సిద్ధి రితి లక్ష్మీ స్తామరస హస్తా ॥ 17

శ్లో. సశ్రియముదారాం శ్రీహృదయహారీ ।
సం వితరతాన్మే సర్వబలధారీ ॥ 1



13. ఓదేవా ! అఖిలాండకోటి భాగ్యము నీహస్తమందున్నది (ఆ హస్తమే సుషుమ్నయని భావించవచ్చును. అప్పుడు మన హృదయములకు వామమున బ్రవహించు సుషుమ్నారశ్మిచే నతడు వామహస్తుడైనట్లు విదితమగును.)అట్టి నీ గొప్పమహిమ నెవడు వర్ణించగలడు?

14. ఓ సంకటహారా ! నీవు హస్తి (గజ) ముఖుడవనియు, సత్వప్రధానుడవైన అధిదేవతా రూపుడవనియు పెద్దలు నిన్ను గుఱించి హెచ్చుగా చెప్పుదురు.

15. అట్టి నీమూర్తియొక్క పాదకమలమం దెవనికి హృదయపూర్వకమగు భక్తియుండునో, ఓశివపుత్రుడా ! వాని వాక్కునం దనిర్వాచ్యమగు శక్తిసంభవించును. (అనగా వాక్సిద్ధి లభించునని గ్రహించునది.)

16. నీవక్కడ (అనగానాకాశమందు) సుజనార్తిని హరించు ఇంద్ర మూర్తివై యుంటివి, యిక్కడ భూమియందు కార్యసిద్ధినిచ్చు …నొక మూర్తివై యుంటివి.

17. గాఢమైన ప్రీతిగలిగి, యత్యంతముగా కొనియాడబడు సిద్ధియను లక్ష్మీదేవి తన హస్తమందు పద్మమును ధరించినట్టిదియై నిన్ను సేవించుచున్నది. (దీనినిబట్టి విష్ణుగణపతులొక్కరేయని స్పష్టమగును.)

18. లక్ష్మీదేవియొక్క హృదయమును హరించినట్టి, సర్వబలములను ధరించునట్టి యాగణపతి నాకుదారముగా మంగళముల నొసగు గాక.

శ్లో. శీతనగజాయాః సూనురతి హృద్యామ్ ।
భూరి కరుణో మే పూరయతు విద్యామ్ ॥ 19

శ్లో. వారణముఖో మే వారయతు కష్టమ్ ।
సర్వమపి దేయా చ్ఛర్వసుత ఇష్టమ్ ॥ 20

శ్లో. మాం చరణ భాజం పాపహర నామా ।
పాలయతు శంభోః సూనురతి ధామా ॥ 21

శ్లో. నిర్జిత జరాధిం నిర్దళిత రోగమ్ ।
దంతి వదనో మే వర్ధయతు యోగమ్ ॥ 22

శ్లో. సుక్షమతమం మే కష్ట హిమ భానో ।
ప్రాణబల మగ్ర్యం దేహి హరసూనో ॥ 23

శ్లో. వాచి మమ దివ్యాం దేహి నిజధాటీమ్ ।
సిద్ధి మజితాస్యై దేహి వరచేటీమ్ ॥ 24

శ్లో. హస్తిముఖ యాచే గాఢరస భక్త్యా ।
ఆవిశ విభో మాం దివ్య నిజశక్త్యా ॥ 25

శ్లో. దేహి నిజతేజః కింకర జనాయ ।
ఈశ్వర గణానాం భారత హితాయ ॥ 26



19. విశేషదయగల పార్వతీతనయుడు నా కధిక మనోహరమైన విద్యనొసగుగాక.

20. గజముఖుడు నాకష్టములను నివారించుగాక. ఆ శివసుతుడు సర్వాభీష్టములను నాకిచ్చుగాక (అనగా వానిని నెరవేర్చి వాని సిద్ధినిచ్చుగాక.)

21. పాపములను హరించు నామముగలవాడు, మిగుల తేజస్సు గలవాడు నగు శంభుసూనుడు తన పాదములను భజించు నన్ను పాలించుగాక.

22. ముసలితనమును, దుఃఖమును జయించునట్టి, రోగమును తొలగించునట్టి యోగమేదికలదో దానిని నాయందు గణపతిదైవము వృద్ధిజేయుగాక.

23. మంచువలె గప్పు కష్టములను దొలగించుటకు సూర్యుడవైన ఓహరసూనుడా ! మిక్కిలి సామర్థ్యముగల శ్రేష్ఠప్రాణబలమును నాకిమ్ము. (మనయందు వ్యవహరించు పంచప్రాణములనెడి విభూతుల రాశియమై, యాత్మోపాధియగునది శ్రేష్ఠప్రాణము)

24. ఓ యజితుడా ! నావాక్కునందు దివ్యమైన నీ నిజధాటి నిచ్చి, దానికి సిద్ధిని మంచి చెలికత్తెగా నిమ్ము.

25. ఓ హస్తిముఖుడా ! విభో ! నీవు దివ్యమైన నీ నిజశక్తితో నాయం దావేశించుటకై నిన్ను గాఢమైన భక్తిరసముతో నేను యాచించుచుంటిని.

26. ఓ గణేశ్వరా ! భారతదేశ హితముకొఱకు నీయొక్క కింకరజనులైన భారతీయులకు నిజతేజస్సు నిమ్ము. (వా ర్యబుషి

శ్లో. సర్వద జనోఽయం వాంఛతి న ముక్తిమ్ ।
దేశకుశలాయ ప్రార్థయతి శక్తిమ్ ॥ 27

శ్లో. గాణపత మేత ద్గీత మతిశుద్ధమ్ ।
ఘాతుభయహారి చ్ఛందసి నిబద్ధమ్ ॥ 28

## 3. ఇంద్రగీతమ్

శ్లో. భర్తా సుకృతానాం హర్తా దురితానామ్।
భర్తా నభసో మే కర్తాస్తు శుభానామ్॥



వంశస్థులు గనుక వారియందు గప్పబడియున్న వారి ఋషితేజమును తిరుగ వారికిమ్మని యిక్కడి ప్రార్థన.)

27. ఓ సర్వదా! ఈ జనుడు తన ముక్తిని కోరుటలేదు. నిజ దేశమునకు కుశలముగూర్చుటకై శక్తిని గోరుచున్నాడు.

(కవియొక్క దేశభక్తిని, నిజదేశస్థులయందు పూర్వ ఋషి సంపద నుద్ధరించవలెనను నా సక్తిని, తనముక్తినిసైతము త్యాగము సర్చు నుదారతను ఈ శ్లోకము సూచించును.)

28. అతి పరిశుద్ధమైన ఛందస్సుతో నిబద్ధమై, గణపతిసంబంధమై వెడలిన యీ గీతము (సకలారిష్టశత్రువర్గ) భయమును హరింపజేయునదిగా ప్రకాశించుగావుత.

## 3. ఇంద్రగీతము

1. సుకృతములను ధరించువాడు, దురితములను సంహరించువాడు, ఆకాశమును భరించువాడు (అనగా నాకాశమునకు ప్రభువు) అయిన ఇంద్రుడు నాకొఅకు శుభములను గూర్చువాడు- అనగా కర్త యగుగాక.

(పాపకర్మలను జేయువారు యమలోకము, పుణ్యకర్మలను జేయువారు స్వర్గమనెడి యింద్రలోకము బడయుదురని ప్రసిద్ధి కలదు. పాపములవలన క్షీణించకుండ పుణ్యమును గాపాడువాడును ఇంద్రుడే కనుక నతడు సుకృతములను ధరించువాడగు చున్నాడు. పుణ్యములకు జయము గూర్చువాడగుట వలన పాపములను సంహరించుట యందును సమర్థుడని స్పష్టమగును అట్టి యింద్రుడాకాశమునకు ప్రభువై,